# టిఆర్ఎస్ డి పార్టీలో భారీ చేరికలు పార్టీలోకి ఆహ్వానించిన తోడేటి శంకర్ గౌడ్

**గోదావరిఖని టౌన్, రిపోర్టర్ (శుభోదయం న్యూస్):**



రామగుండం నియోజక వర్గానికి చెందిన పలువురు కుల సంఘాల నాయకులు మహిళలు పెద్ద ఎత్తున తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ పార్టీ విధి విధానాలు నచ్చి ఈరోజు రామగుండం నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశ కార్యక్రమంలో.. టిఆర్ఎస్ డి పార్టీలో చేరడం జరిగింది. రామగుండం నియోజకవర్గం లో వివిధ ఏరియాలకు చెందిన వీరికి తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి శంకర్ గౌడ్ , పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు డాక్టర్ వాసంపల్లి ఆనంద్ బాబు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా తోడేటి శంకర్ గౌడ్ మాట్లాడుతూ. రామగుండం నియోజకవర్గం లో తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ పార్టీని నియోజకవర్గ వ్యాప్తంగా బలోపేతమే దిశగా ముందుకు పోతూ మండల స్థాయి గ్రామస్థాయి వరకు వివిధ డివిజన్లలో.పార్టీ మరియు అనుబంధ సంఘాల కమిటీలు వేయనున్నమని అన్నారు. ఈ నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాడుతామని అలాగే రానున్న రోజుల్లో వచ్చే సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి, మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో తెలంగాణ రక్షణ సమితి డెమోక్రటిక్ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి శంకర్ గౌడ్, జిల్లా అధ్యక్షులు డాక్టర్ వాసంపల్లి ఆనంద్ బాబు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈదునూరి నర్సింగ్, మహిళల విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి స్వరూప, కార్పొరేషన్ అధ్యక్షులు నీలం బిక్షపతి,పాల్గొన్నారు.పార్టీలో చేరిన వారి పేర్లు,తాళ్ల పెల్లి శ్రీహరి గౌడ్, బాలసాని కొమురయ్య గౌడ్, బొడ్డుపల్లి రాజు, గందు వెంకన్న గౌడ్, గంధం పోషాలు, ఉడ్నాల రాజేష్ కుమార్, బొమ్మ శ్రావణ్ గౌడ్, ఎన్నం శ్రీనివాస్, పొన్నం రవీందర్, ఏగోలపు శంకర్ గౌడ్, పెనుగొండ శ్రీనివాస్,అన్షుల్, ముత్తునూరి రాజమ్మ, దుబ్బాక వనజ, వరికోప్పల సరిత, బాలసాని సరోజన, మాదాసి మంజుల, వరికొప్పుల మంగ, ఆవునూరి మంజుల,తదితరులు పాల్గొన్నారు.

# ఖనిలో దారి మైసమ్మ గుళ్లను కూల్చివేసిన అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని హైకోర్ట్ ను ఆశ్రయించిన మద్దెల దినేష్

**రామగుండం మండలం, రిపోర్టర్ (శుభోదయం న్యూస్):**




పెద్దపల్లి జిల్లా గోదావరిఖని లోని రామగుండం నగర పాలక సంస్థ అధికారులు దారి మైసమ్మ గుళ్ల కూల్చివేత పై గౌరవ హైకోర్ట్ లో పిటిషన్ దాఖలు అయిందని సామజిక కార్యకర్త మద్దెల దినేష్ ఒక ప్రకటన లో పేర్కొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నవంబర్ 5వ తేదీన అర్ధరాత్రి దొంగల్లా గా గోదావరిఖనిలో రోడ్లకు అడ్డంగా దారి మైసమ్మ గుళ్ళు ఉన్నాయని, జి.ఓ మరియు సుప్రీం కోర్ట్ ఆర్డర్ ప్రకారమే చేశామని, తప్పును కప్పి పుచ్చుకునే ప్రయత్నం చేస్తూ అతి ఉత్సాహంగా అధికారులు తమ క్రింది స్థాయి సిబ్బందితో జేసీబీ లు ఇతర యంత్రాలతో కూల్చివేసారని, స్థానిక ప్రజలు ఎంతో నమ్మకంతో భక్తి శ్రద్దలతో కొలిచే దారి మైసమ్మ గుళ్ళను పూజిస్తూ సుమారు 30 నుండి 35 ఏళ్ల క్రితం నిర్మిస్తే వాటిని సునాయసంగా కూల్చి వేయడం దుర్మార్గపు చర్య అని, మున్సిపల్ అధికారుల పై పోలీస్ యంత్రాంగంకు ఫిర్యాదు చేసినప్పటికిని ఎలాంటి చర్య తీసుకోక పోవడంతో,సామాన్య ప్రజానీకానికి ఒక చట్టం, అధికార యంత్రాంగానికి మరో చట్టమా అని రామగుండం నగర పాలక సంస్థ అధికారుల పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని గౌరవ హైకోర్ట్ లో పిటిషన్ ధఖాలు డబ్ల్యూ పి. నెంబర్ 35220 /2025 చేయడం జరిగిందని పిటిషనర్ మద్దెల దినేష్ తెలిపారు.గౌరవ హైకోర్ట్ లో గుళ్ల కూల్చివేత పై నేడు విచారణ జరుగగా మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ హాజరై తప్పును కప్పి పుచ్చుకునే ప్రయత్నం మరియు గౌరవ హైకోర్ట్ ను పక్క దారి పట్టించే ప్రయత్నం చేయగా కోర్ట్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయగా తమ తప్పును తెల్సుకొని అధికార యంత్రాంగమే కూల్చివేశారని కోర్టులో ఒప్పుకున్నారని నగర పాలక సంస్థ అధికారులు తప్పుడు జి.ఓ లు చూపిస్తూ, కేవలం దారికి అడ్డంగా ఉన్న 15 గుళ్ళు మాత్రమే తొలగించామని గౌరవ హైకోర్ట్ తెలిపారని పేర్కొన్నారు. అసలు గుళ్ల కూల్చివేత పై ముందుగా ప్రజలకు చెప్పాల్సిన అవసరం? లేదా అని ప్రజల అనుమతి తీసుకున్నారా? అని గౌరవ హైకోర్ట్ మున్సిపల్ అధికారుల ను ప్రశ్నించగా అధికారులు వేరే చోట గుళ్ల నిర్మాణం కోరుకు భూమి కేటాయించిన అని చెప్పగా, భూమి అలాట్ మెంట్ లెటర్ ఏది అడగగా మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ ఎలాంటి సమాధానం ఇవ్వకపోగా మౌనం వహించారని పేర్కొన్నారు.మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ ఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్ అరుణ శ్రీ మరియు టౌన్ ప్లానింగ్ అధికారి నవీన్ పేర్లను పిటిషన్ తొలగించాలని కొరగా గౌరవ హై కోర్ట్ నిరకరించిందని, కౌంటర్ ధఖాలు చేసాక అధికారుల పాత్ర లేకపోతే వారి పేర్లను అప్పుడు తొలగించడానికి విచారణ చెప్పాడుతామని కోర్ట్ తెలిపింది. కోర్ట్ రెండు వారాలు గడువు ఇస్తూ గుళ్లను ఎందుకు కూల్చారో కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయమని ఆదేశించిందని, ఇట్టి విషయం పై పోలీస్ డిపార్ట్మెంట్ విచారణ చేసి డీటెయిల్డ్ కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయమని మరియు జిల్లా కలెక్టర్ గారిని ప్రత్యేక కౌంటర్ పిటిషన్ దాఖలు చేయమని గౌరవ హైకోర్టు ఆదేశాలు జారి చేసిందని మద్దెల దినేష్ తెలిపారు. పిటిషనర్ తరుపున వాదించిన సీనియర్ కౌన్సిల్ ఏ. రవీందర్ రెడ్డి, అడ్వకేట్ సావన్ చక్రవర్తి గార్లు పాల్గొన్నారు.

# సీఎం సహాయం నిధి ప్రజలకు గొప్ప వరం

**పేదప్రజల సీఎం సహాయం నిధి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే**

**గద్వాల్ జిల్లా, ప్రతినిధి -రమేష్ (శుభోదయం న్యూస్):**




గద్వాల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ధరూర్ మండల పరిధిలోని వివిధ గ్రామాలకు సంబంధించిన లబ్ధిదారులకు సీఎం సహాయ నిధికి నమోదు చేసుకున్న వారికి సీఎం సహాయం నిధి ద్వారా మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. మహేశ్వరి గుంట మెకానిక్ సవారన్న కు (చికిత్స) నిమిత్తం 60000 రూపాయల చెక్కును. పి. వీరేష్ వీరేష్ వెంకటరామిరెడ్డి కు (చికిత్స) నిమిత్తం 44000 రూపాయల చెక్కును. జుట్టు పద్మము జి. తాయ్ రెడ్డి కు (చికిత్స) నిమిత్తం 24000 రూపాయల చెక్కును. లేట్ మల్దకల్ సుజాత కు (చికిత్స) నిమిత్తం 18500 రూపాయల చెక్కును.భీమన్న సంఘం సవారప్ప కు (చికిత్స) నిమిత్తం 16000 రూపాయల చెక్కును. బి గీతమ్మ బి. సవారన్న కు (చికిత్స) నిమిత్తం 12000 రూపాయల చెక్కును.నర్సింహులు గట్టు నడిపి తిమ్మప్ప కు (చికిత్స) నిమిత్తం 10000 రూపాయల చెక్కును. చిన్న ఆంజనేయులు హనుమంతు కు (చికిత్స) నిమిత్తం 9500 రూపాయల చెక్కులను అందజేసిన జరిగినది. అదే విధంగా గట్టు మండల పరిధిలోని ఆలూరు గ్రామానికి చెందిన ఎండీ దర్వేజ్ బీ బాషా తిమ్మప్ప కు (చికిత్స) నిమిత్తం 20000 రూపాయల చెక్కును. అందజేశారు.....

# సొంత గూటికి చేరిన బచ్చన్ రాజు యాదవ్

**శ్రీ గణేష్ సమక్షంలో ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక**

**పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే శ్రీ గణేష్**

**తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్(శుభోదయం న్యూస్):**



కంటోన్మెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు కొనసాగుతున్నాయి. మొదటి నుండి కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసిన నాయకులు కొన్ని కారణాలవల్ల పార్టీని వీడి కారు పార్టీలో చేరిన విషయం తెలిసిందే. తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు ఒకటో వార్డు నేత బచ్చన్ రాజుబ్యాదవ్ తెలిపారు. ఉక్కు మహిళగా పేరుగాంచిన ఇందిరా గాంధీ జన్మదిన వేడుకల్లో భాగంగా తిరిగి సొంతగూటికి చేరిన కాంగ్రెస్ పార్టీలో చేయడం సంతోషంగా ఉందని, బచ్చన్ రాజు యాదవ్ తెలిపారు. నియోజక వర్గంలోని నాలుగో వార్డు జేబీఎస్ వద్ద ఇందిరా గాంధీ విగ్రహం వద్ద ఎమ్మెల్యే శ్రీ గణేష్ పార్టీ కండువా కప్పి ఆయనను పార్టీలో సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ గణేష్ మాట్లాడుతూ... నియోజకవర్గంలోనీ ఒకటో వార్డుకు, కాంగ్రెస్ పార్టీకి మరింత బలం చేకూరుందని అన్నారు. గడిచిన 30 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీతో బచ్చన్ రాజ్ యాదవ్ కు అనుబంధం ఉందని వెల్లడించారు. ఈ సందర్భంగా బచ్చన్ రాజు యాదవ్ మాట్లాడుతూ.... మూడు దశాబ్దాల క్రితమే తన కాంగ్రెస్ పార్టీలో కార్యకర్తలని, కొన్ని అనివార్య కారణాల వలన పార్టీని విడాల్సి వచ్చిందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత తీసుకున్న సంక్షేమ పథకాలు, పేద ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని తిరిగి సొంతగూటికి వచ్చానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 1 వార్డు అధ్యక్షుడు మారుతి గౌడ్, 3వ వార్డు ఇన్ చార్జీ మహేష్, 4వ వార్డు అధ్యక్షుడు దుడ్డు సత్యనారాయణ, గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ కరణ్ సింగ్, శ్రీ పెరుమల్ ఆలయం ధర్మకర్త దర్గా రవికుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పార్టీ మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అడ్డగూడూరులో ఘనంగా మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

**అడ్డగూడూర్ మండలం(శుభోదయం న్యూస్):**



అడ్డగూడూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దివంగతమాజీ ప్రధానమంత్రి ఉక్కు మహిళ ఇందిరాగాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నిమ్మనగోటి జోజి ఘనంగా కేక్ ను కట్ చేసి మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు.తదనంతరం జోజి మాట్లాడుతూ మాజీ ప్రధాని అయిన ఇందిరా గాంధీ మన దేశ ప్రజలకు ఆదర్శమయి తను దేశానికి ఎనలేని కృషి చేశారని ఈ విధంగా గుర్తుచేశారు.నాడు ఇందిరమ్మ పాలనలోనే పే ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి కట్టించారని అదే విధంగా నేడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చాక మరల పేదలకు రూపాయలు 5 లక్షలతో నూతన ఇందిరమ్మ ఇండ్లను కట్టిస్తున్నామని కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు పేద ప్రజల కోసమే పని చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాచకొండ రమేష్,కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి, గూడెపు పాండు,కదారి రమేష్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి , వల్లంబట్ల రవీందర్ రావు , పాశం సత్యనారాయణ బొమ్మగాని లక్ష్మయ్య,తోట మదన్మోహన్, గూడెల్లి యాదయ్య, మందుల లక్ష్మయ్య, వరికుప్పల ఇద్దయ్య ,మందుల సోమన్న,యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి క్రీడలలో ఎన్నికైన విద్యార్థినిలకు ఘన సన్మానం

**నల్లబెల్లి మండల ప్రతినిధి(శుభోదయం న్యూస్):**



నల్లబెల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో చదువుతున్న హారిక మహాలక్ష్మి అక్షితలు రన్నింగ్ లాంగ్ జంప్ షాట్ పుట్ లలో రాష్ట్ర స్థాయిలో ఎన్నికైన విద్యార్థినిలకు. బీసీ హక్కుల సాధన సమితి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి. చింతకింది కుమారస్వామి ఘనంగా సన్మానించారు తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక వరంగల్ జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య ఆధ్వర్యంలో జరిగిన సన్మాన సమావేశంలో చింతకింది కుమారస్వామి మాట్లాడుతూ పిల్లలు చదువుతోపాటు క్రీడలు వ్యాయామాలు దేహదారుఢ్య మనసు ప్రశాంతత చురుకు దనంగా ఉంటాయని పిల్లలు మానసిక ఒత్తిడిని జయిస్తా రని చదువుతోపాటు క్రీడారంగంలో కొనసాగించాలని విద్యార్థులకు సూచించారు ఈ కార్యక్రమంలో బట్టు సాంబయ్య .పరికి కోర్నేలు. మనుగొండ ప్రసాద్. దిండు భరత్. మామిండ్ల ఐలయ్య. జిల్లా పరిషత్ స్కూల్ హెడ్మాస్టర్. ఉపాధ్యాయని. ఉపాధ్యాయులు. తదితరులు పాల్గొన్నారు

## పేద ప్రజల కోసం కృషి చేసిన ఇందిరా గాంధీ సేవలు చిరస్మరణీయం ఇందిర గాంధీ విగ్రహానికి నివాళు లర్పించిన దర్గా రవికుమార్

**తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్(శుభోదయం న్యూస్):**




ఉక్కు మహిళ, భారతరత్న, మహిళ తొలి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ పేద ప్రజలకు ఉపయోగపడే ఎన్నో సంస్కరణాలను అమలు చేశారని, వారి సేవలు చిరస్మరణీయమని, శ్రీ వెంకటేశ్వర పెరుమాళ్ ఆలయ ధర్మకర్త, దళితరత్న అవార్డు గ్రహీత దర్గా రవికుమార్ అన్నారు. కంటోన్మెంట్ నియోజకవర్గంలోని జూబ్లీ బస్ స్టేషన్ దగ్గర ఇందిరాగాంధీ విగ్రహానికి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎమ్మెల్యే శ్రీ గణేష్ తో కలిసి దర్గా రవికుమార్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దర్గా రవికుమార్ మాట్లాడుతూ... జమీందారీ వ్యవస్థను అంతం చేసి గరీబ్ అటావో నినాదంతో పేదరికం నిర్మూలనకు ఇందిరా గాంధీ ఎంతో కృషి చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఈపూరు వినోద్ కుమార్, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వనభోజనం మహోత్సవం

**నల్లబెల్లి మండల, ప్రతినిధి(శుభోదయం న్యూస్):**



నల్లబెల్లి మండలంలోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కార్తీకమాసం వన భోజనా మహోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా నర్సంపేటలోని మాదన్నపేట చెరువు దగ్గర శ్రీ రామలింగేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ ప్రాంగణంలో నల్లబెల్లి మండల సంఘం కుటుంబ సభ్యులందరూ ఆటపాటలతో సంతోషంగా గడపడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వరంగల్ జిల్లా కోశాధికారి గందె శ్రీనివాస్ గుప్తా, నల్లబెల్లి మండల అధ్యక్షుడు నీల వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షులు మురికి రవీందర్, యూత్ అధ్యక్షుడు రామిని సంతోష్, మహిళా సంఘ అధ్యక్షురాలు గందె శ్రీలత,ఆర్యవైశ్య సంఘ సభ్యులు మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జమీందారు వ్యవస్థను అంతం చేసిన పోరాట యోధురాలు "ఇందిరాగాంధీ" ఘనంగా ఇందిరాగాంధీ 108వ జయంతి వేడుకలు





తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్ (శుభోదయం న్యూస్):

జమిందారీ వ్యవస్థను అంతం చేసి, గరీబీ హఠావో నినాదంతో పేదరికారాన్ని నిర్మూలించడానికి, తొలి మహిళ ప్రధాని ఇందిరాగాంధీ, ఎన్నో సంస్కారణాలను, అమలు చేశారని, కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీ గణేష్ అన్నారు. సికింద్రాబాద్ జూబ్లీ బస్ స్టేషన్ దగ్గర కాంగ్రెస్ పార్టీ 4వ వార్డు అధ్యక్షుడు దుడ్డు సత్యనారాయణ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ 108వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు బచ్చన్ రాజు ఎమ్మెల్యే శ్రీ గణేష్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ గణేష్ మాట్లాడుతూ... ఇందిరాగాంధీ చిన్నతనంలోనే నెహ్రూ మహాత్మా గాంధీతో కలిసి స్వతంత్ర ఉద్యమంలో అడుగుపెట్టారని గుర్తు చేశారు. తొలి మహిళ ప్రధానిగా ఇందిరాగాంధీ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. విప్లవాత్మక నిర్ణయాలు తీసుకోవడంతో పాటు భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటింగ్ చెప్పిన గొప్ప వంతగా ఇందిరాగాంధీ చరిత్రలో నిలిచిపోయారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను కొనసాగిస్తూ ఇందిరమ్మ రాజ్యం దిశగా అడుగులు వేస్తున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ వివిధ వార్డుల అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వివిధ దేవాలయాల చైర్మన్లు, ధర్మకర్తలు కాంగ్రెస్ సీనియర్ నాయకులు వివిధ బస్తీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# కబ్జాకు గురైన మా భూమిని తిరిగి మాకు ఇప్పించండి

మెదక్ జిల్లా, ప్రతినిధి బాలా గౌడ్ (శుభోదయం న్యూస్):



–న్యాయం చేయమని మూడు సంవత్సరాలుగా రెవెన్యూ చుట్టూ ప్రదక్షిణలు –అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ఫిర్యాదు చేసినా ఫలితం లేదని ఆవేదన మెదక్ జిల్లా తూప్రాన్ రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో బుధవారం ఉదయం నుండి సుమారు మూడు గంటలపాటు భూ బాధిత రైతు కుటుంభం భూ కబ్జా విషయమై ఆర్డీవో జయచంద్రారెడ్డి ముందు తెలుపుతూ ఆందోళన చేపట్టారు.వివరాల్లోకి వెళ్తే....మనోహరాబాద్ మండలం వెంకటాపూర్ అగ్రహారం గ్రామానికి చెందిన మహిళా రైతు దోమల లక్ష్మీ కుటుంబీకులు తమకు అధికారులు భూమి విషయంలో అన్యాయం చేశారని మీడియాతో వారి బాధను పంచుకున్నారు.వెంకటాపూర్ ఆగ్రహం శివారులో సర్వే నంబర్ 317 లో ఉన్న విస్తీర్ణం 39 గుంటలలో తమ పూర్వీకుల భాగం 19.5 గుంటల భూమి పై ఫేక్ హెచ్.ఆర్.సి సర్టిఫికెట్ తయారు చేసి భూమిని కాజేశారని న్యాయం చేయాలని మూడు సంవత్సరాలుగా ఆర్.డి.ఓ కార్యాలయం చుట్టూ చెప్పులు అరిగేలా తిరిగినా రెవెన్యూ ఉన్నతాధికారులు స్పందించలేదని నిలదీశారు.ఫేక్ హెచ్.ఆర్.సి ని రద్దు చేసి తమ భూమిని తమకు ఇవ్వాలని మూడు సంవత్సరాల నుండి తిరుగుతున్నా పట్టించుకోకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని భాదితులు ఆవేదనతో ఆరోపించారు.మూడు గంటలుగా ఆర్డీవో కార్యాలయంలో భోరున విలపిస్తూ కార్యాలయం ముందు వృద్దులు,మహిళలు ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆర్.డి.వో తహశీల్దార్ ఈ రెండు శాఖల అధికారులు కాసులకు కక్కుర్తిపడి తమకు అన్యాయం చేస్తున్నారని బోరున విలపించారు.2023 నుండి కార్యాలయం చుట్టూ తిప్పుతున్నారని వారన్నారు.హెచ్. ఆర్.సి, లోకాయుక్త, ఎస్సి–ఎస్టీ,సీ.సీ.ఎల్ అలాగే ప్రజావాణి ద్వారా జిల్లా కలెక్టర్ లకు ఫిర్యాదు చేశామని ఐనా న్యాయం జరగలేదని కార్యాలయాల చుట్టూ తిరిగి తిరిగి విసిగి పోయామన్నారు.రెవెన్యూలో ధనికులకే న్యాయం జరుగుతుందని పేదలకు న్యాయం జరగదన్నట్లు వ్యవహరించారని ఆరోపించారు.తాము దళితులమని పేదలమని చిన్నచూపు చూస్తూ కాలయాపన చేస్తూ ఇబ్బందులకు గురి చేశారని బాధిత మహిళలు వృద్ధులు మీడియా ద్వారా తెలిపారు.ఆర్డీవో వివరణ తూప్రాన్ ఆర్డీవో జయచంద్ర రెడ్డిని వివరణ కోరగా మనోహరాబాద్ మండలం వెంకటాపూర్ అగ్రహారం పరిధిలోని 317 సర్వే నంబర్లో భూమికి సంబంధించిన పూర్వాపరాలు పరిశీలించిన మీదట అన్యాయం జరిగిన రైతులకు న్యాయం జరిగేలా చూస్తానని ఫేక్ డాక్యుమెంట్ ద్వారా కబ్జాకు గురైన భూమిని పూర్తిగా పరిశీలించి భూబాధితులకు అతి త్వరలో న్యాయం చేస్తామని ఆర్డీవో జయచంద్రారెడ్డి హామీ ఇచ్చారు.

## ఘనంగా ఇందిరగాంధీ 108వ జయంతి వేడుకలు

**పేద ప్రజల కోసం చేసిన ఇందిరా గాంధీ సేవలు చిరస్మరణీయం కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ గ్రేటర్ హైదరాబాద్ వైస్ చైర్మన్ కరణ్ సింగ్**

తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్ (శుభోదయం న్యూస్):



ఉక్కు మహిళ, భారతరత్న, మహిళ తొలి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ పేద ప్రజలకు ఉపయోగపడే ఎన్నో సంస్కరణాలను అమలు చేశారని, వారి సేవలు చిరస్మరణీయమని, కాంగ్రెస్ పార్టీ గ్రేటర్ హైదరాబాద్ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ కరణ్ సింగ్ అన్నారు. బోయిన్ పల్లిలో బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ తో, జూబ్లీ బస్ స్టేషన్ లో ఎమ్మెల్యే శ్రీ గణేష్ తో, గాంధీభవన్ లో ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరిగారి ప్రీతం లతో కలిసి, ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కరణ్ సింగ్ మాట్లాడుతూ... జమీందారీ వ్యవస్థను అంతం చేసి, గరీబ్ అటావో నినాదంతో పేదరికం నిర్మూలనకు ఇందిరాగాంధీ ఎంతో కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు, సి.హెచ్ వినోద్ సింగ్, రెజ్లింగ్ కోచ్ సాయిబాబా యాదవ్, అరుణ్ యాదవ్, రాజు యాదవ్, సురేష్ యాదవ్, సత్యనారాయణ యాదవ్, ఎం, లక్ష్మణ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు బీమా పెంపు విధానం గురించి అవగాహన కార్యక్రమం

రామాయంపేట(శుభోదయం న్యూస్):



మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం నాడు మండల ఎంపీడీవో శాజీలోద్దీన్ అధ్యక్షతన మరియు లేబర్ అసిస్టెంట్ అధికారి రాజు ఆధ్వర్యంలో తెలంగాణ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ మండలిలో నమోదు చేసుకున్న లేబర్ కార్డు ఉన్న కార్మికులకు కొత్తగా ప్రవేశపెట్టిన కార్మికుల బీమా పెంపు విధానం గురించి కార్మికులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుడు సహజ మరణం పొందితే బీమా 1 లక్ష నుంచి 2 లక్షల వరకు ప్రభుత్వం పెంచుతుందన్నారు. ప్రమాదవశాత్తు కార్మికుడు మరణం పొందితే బీమా 6 లక్షల నుంచి 10 లక్షల వరకు పెంపు చేయడం జరుగుతుందన్నారు.ప్రమాదవశాత్తు పూర్తిగా శాశ్వతం కలిగిన వారికి 5 లక్షల వరకు ఆర్థిక సహాయం అందిస్తారన్నారు. ప్రమాదవశాత్తు పాక్షిక శాశ్వత అంగవైకల్యం కలిగిన వారికి 4 లక్షల వరకు ఆర్థిక సాయం అందజేయడం జరుగుతుందన్నారు.కార్మికులకు బీమా పెంపు విషయంలో మునుపటి పద్ధతి ప్రకారము కార్మికులు అన్ని అర్హతలు గలవారు ధ్రువ పత్రాలతో దరఖాస్తు చేసుకునట్లయితే ఈ ఆర్థిక సహాయాన్ని పొందవచ్చున్నారు.మీ దగ్గరలో ఉన్న మీసేవ కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ రాజు,న్యాక్ అధికారులు నిజామొద్దీన్,రామకృష్ణ చారి,భక్త మాల,లేబర్ ఇన్సూరెన్స్ అధికారి శ్రీకర్ గౌడ్ భవన నిర్మాణ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 'వన్' ఆర్డర్‌లపై అదనపు ఛార్జీలు విధించనున్న స్విగ్గీ

ప్రముఖ ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్ స్విగ్గీ తన ప్రీమియం మెంబర్షిప్ 'వన్' నుంచి చేసే ఆర్డర్‌లపై కొత్త ఛార్జీలను అమలు చేయనున్నట్టు వెల్లడించింది.ఎంపిక చేసిన రెస్టారెంట్లకు ఈ కొత్త ఛార్జీలు వర్తిస్తాయని కంపెనీ ఓ ప్రకటనలో తెలిపింది. నవంబర్ 25 నుంచి కొత్త రుసుము అమల్లోకి వస్తుందని, ఈ మేరకు ఎంపిక చేసిన రెస్టారెంట్లకు సమాచారం ఇచ్చినట్టు పేర్కొంది. ఆర్డర్ మొత్తంపై ఆధారపడి రుసుము ఉండొచ్చుని సమాచారం. కొత్త రుసుము కారణంగా ఒక్కో ఆర్డర్‌పై రూ. 2–5 మధ్య పెరిగే అవకాశం ఉంది. చెల్లించాల్సిన తుది మొత్తం ఒక రెస్టారెంట్ చెల్లించే ఖచ్చితమైన రుసుము ఆ వారంలో ఎన్ని స్విగ్గీ వన్ ఆర్డర్‌లను పొందుతుందో దానిపై ఆధారపడి ఉంటుందని కంపెనీ వివరణ ఇచ్చింది. కొత్త లెవీ ప్రామాణికంగా 17–25 శాతం బేస్ కమిషన్, ఇతర రుసుములు వంటి ప్రస్తుత ఛార్జీలకు అదనంగా ఉంటుంది. కాగా, ఈ ఏడాది మే నెల నుంచి కంపెనీ తన ప్రీమియం మెంబర్లకు అదనపు రుసుమును వసూలు చేయడం మొదలుపెట్టింది. గతంలో స్విగ్గీ వన్ వినియోగదారులకు ఈ రుసుము విషయంలో మినహాయింపు ఉండేది.

## రామాయంపేటలో ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

రామాయంపేట(శుభోదయం న్యూస్):



మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలోని ఇందిరాగాంధీ విగ్రహం వద్ద ఆమె జయంతి సందర్భంగా టిపిసిసి సభ్యుడు చౌదరి సుప్రభాత రావు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ విగ్రహానికి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మెదక్ పార్లమెంటు సభ్యులుగా ఇందిరాగాంధీ ప్రాతినిథ్యం వహించి,దేశవ్యాప్తంగా దేశంలో అనేక సేవా కార్యక్రమాలు ఆమె చేపట్టిందన్నారు.అప్పట్లో మన ప్రాంతంలో ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ,బీడీఎల్ ఫ్యాక్టరీ బిహెచ్ఇఎల్ లాంటివి ఆమె చోరవతో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆమె ఆశయాలను కొనసాగిస్తూ ఆశయ సాధన కోసం కృషి చేయడం జరుగుతుందన్నారు.మన నియోజకవర్గంలో ఎమ్మెల్యే రోహిత్ రావు ఆధ్వర్యంలో ఈ నియోజకవర్గ అభివృద్ధికి ఇందిరాగాంధీ మరియు రాజీవ్ గాంధీ ఆశయాలను అయన కొనసాగిస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ధర్మారం చెరువులో చేప పిల్లలను వదిలిన కాంగ్రెస్ నాయకులు

రామాయంపేట(శుభోదయం న్యూస్):



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారులకు చెరువులలో చేప పిల్లల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది.అందులో భాగంగా బుధవారం నాడు రామాయంపేట మండలం ప్రగతి ధర్మారం పెద్ద చెరువులో మూడు రకాల చేప పిల్లలను గ్రామ కార్యదర్శి మహేందర్ మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాసాయిపేట మల్లేశం ఆధ్వర్యంలో చేప పిల్లలు చెరువులో వదిలే కార్యక్రమం ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధర్మారం చెరువులో దాదాపు 176200 చేప పిల్లలను వదలడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ సిబ్బంది భరత్ కుమార్,మహేష్,హాజీ పాషా,పట్టేరి నాగరాజు,పిట్ల సిద్దయ్య,బద్రి సిద్ధ రాములు,కృష్ణ,సుందరయ్య, నారాయణ నరసయ్యతో పాటు గ్రామ పెద్దలు,ముదిరాజ్ సంఘం సభ్యులు,యువకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## తోనిగండ్ల గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసిన వైద్యులు

రామాయంపేట(శుభోదయం న్యూస్):



మెదక్ జిల్లా రామాయంపేట మండలంలోని తొనిగండ్ల గ్రామంలో బుధవారం నాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది మాన్సూన్ కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.ఇందులో గ్రామంలో ఉన్న ప్రజలకు బీపీ,షుగర్ తదితర వ్యాధులతో బాధపడుతున్న రోగులను గుర్తించి వారికి తగిన పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులను పంపిణీ చేశారు.సీజనల్ వ్యాధులు గ్రామంలో వ్యాపించకుండా నివారణ చర్యగా జ్వరానికి సంబంధించిన మాత్రలను కూడా ప్రజలకు అందించారు.పరిసరాల పరిశుభ్రత పై గ్రామంలో ఉన్న ప్రజలకు అపరిశుభ్రంగా ఉండకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ కళ్యాణి వీణ,ఏఎన్ఎం ఎలీషా,మాజీ ఏఎన్ఎం సుజాత వెంకటేశ్వరరావు ఆశా వర్కర్లు లక్ష్మి,రాధిక,రాణి గ్రామస్థులు పాల్గొన్నారు.

## రామగౌడ్ మరణం పార్టీకితీరని లోటు టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి

మెదక్ జిల్లా, ప్రతినిధి బాలా గౌడ్(శుభోదయం న్యూస్):



వెల్దుర్తి మండలం మన్నె వారి జలాల్పూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు రామ గౌడ్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డితీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.రామా గౌడ్ బుధవారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న రాజిరెడ్డి గ్రామానికి చేరుకొని రామ గౌడ్ పార్థివ దేహం పై పూలమాలలువేసి నివాళులర్పించారు కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని నింపారు. రెండు దశాబ్దాల కాలంగా రామ గౌడు రాజకీయాల్లో ఉంటూ అంకితభావంతో పనిచేసే పలువురుని కాంగ్రెస్ సర్పంచులుగా ఎంపిటిసిలుగా గెలిపించాలని గుర్తు చేశారు. ఆయన కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని రాజిరెడ్డి అన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు నరేందర్ రెడ్డి మహేష్ రెడ్డిలు పాల్గొన్నారు.

